మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
డిసెంబరు, 2024 సంపుటి 14, సంచిక 7
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL
LANDMARK
The Great Upgrade

ASBL
LANDMARK
The Great Upgrade

ASBL
LANDMARK
The Great Upgrade

Kukatpally, Y Junction




~~8.5% Interest on Home Loan~~

Enjoy **0%** monthly interest on your Home Loan!

*Only for the first 100 buyers

Scan this QR to enjoy **the great upgrade**!


ASBL LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved
LIFESTYLE
Designed to give you more ameneties per flat, with
35+ Amenities to cater to your every want. Including -
Temple and Cultural Workshop, Party Halls and
a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
*T&C Apply
Scan this QR to enjoy the great upgrade!
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

Merry Christmas

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

డిసెంబరు, 2024 సంపుటి 14 , సంచిక 7

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc












సిఎం రేవంత్ ప్రజాపాలనకు ఏడాది... 4వ పేజీలో...




ముగిసిన '9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు' 11 వ పేజీలో...



చికాగోలో ఘనంగా నాట్స్ బాలల సంబరాలు 8 వ పేజీలో...



గేమ్‌ఛేంజర్ 17వ పేజీలో...




వైభవంగా చైతూ, శోభితల వివాహం 17వ పేజీలో...

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# సిఎం రేవంత్ ప్రజాపాలనకు ఏడాది...





డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలను ఘనంగా కార్యక్రమాలను నిర్వహించింది.. భారీ బహిరంగ సభ ఇంటిగ్రేటెడ్ భవనాలకు శంకుస్థాపనలు చేసింది. జిల్లాల్లో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం ప్రారంభించింది. ఒక్కో రోజు ఒక్కో డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త వేడుకలను ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాటు చేసింది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఏడాది పాలన సంబరాలపై ప్రతిపక్షాలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. మహిళలకు కేటాయించిన ఉచిత బస్సు ప్రయాణం తప్పా, మిగతా ఏ హామీని అమలు చేయకుండా ఎలా సంబరాలు జరుపుకుంటారని ప్రతిపక్షాల నుంచి నిరసన వ్యక్తం అవుతోంది. గత సంవత్సరం పాటుగా కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులకు గురయిన పలు రంగాల వారికి సమాధానాలు చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల పొట్ట కొట్టారు. వారి బతుకులు అంధకారంలోకి వెళ్లేలా చేసి, వారికి ఇస్తానన్న డబ్బులు ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో ఆటో కార్మికులు ధర్నాలు చేసేవరకు వచ్చేలా చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మూసీ ప్రక్షాళన, హైడ్రా వల్ల ఇళ్లు కోల్పోయిన పేద మధ్య తరగతి వాళ్లకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నాయి. ఇక అధికారంలోకి రాగానే పేద ప్రజలకు సొంతింటి కల నేరవేరుస్తామని హామీ ఇచ్చి, ఉండటానికి ఇళ్లు లేకుండా చేసినందుకు సంబరాలు చేస్తున్నారా అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. పోలీసులతో పోలీసులను కొట్టించిన ప్రభుత్వాన్ని చరిత్రలో ఇప్పటివరకు ఎవరు చూసుండరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రభుత్వ పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తవుతోంది. ఈ ఏడాదిలో సీఎం గా రేవంత్ రాజకీయంగానే కాదు.. ప్రభుత్వాధినేత గానూ తన మార్క్ నిరూపించుకున్నారు. మంత్రివర్గ సహచరులు.. తన టీం తో కలిసి కొత్త విజయాలు నమోదు చేసారు. ఏడాది కాలంలో రేవంత్ సాధించిన విజయాలను తెలంగాణ సీఎంఓ అంశాల వారీగా వెల్లడించింది. దేశంలో ఏ రాష్ట్రంలో.. ఎప్పుడూ చేయని విధంగా .. ఆర్థిక కష్టాలు ఉన్నా ఒకే విడతలో రూ 2 లక్షల వరకు రుణ మాఫీ చేసి కొత్త రికార్డు నెలకొల్పారు. అదే విధంగా దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత అతి తక్కువ సమయంలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కింది. ఈ విషయమై సీఎం రేవంత్ ప్రజలకు పంపిన ఓపెన్ లెటర్ లో కూడా ఆయన సాధించిన విజయాలను చెప్పుకొచ్చారు. ఈ మొదటి సంవత్సరంలో



వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. మహిళా సంక్షేమ పథకాలు, కుల గణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలు ఇతర ప్రభుత్వాల వంటి అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరగుతోందన్నారు. మహిళా సంక్షేమం, రైతులు, హౌసింగ్, ఆర్థిక వృద్ధి, పట్టణాభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, కుల గణన వంటి అంశాలున్నాయి. కాగా, మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు, ఉచిత డొమెస్టిక్ పవర్ (200 యూనిట్ల వరకు), రూ.500 వంట గ్యాస్ సిలిండర్ అందించినట్టు తెలిపారు.

25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ.21,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఎంఎస్‌పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించినట్టు తెలిపారు. అంతేకాకుండా రైతులకు 24/7 ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు పేర్కొన్నారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు చేపట్టామని, దీనికి వేగవంతంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

ఒక్క ఏడాదిలో యువతకు 55,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు. ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించామని సీఎం పేర్కొన్నారు. 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు సాధించామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా యుద్ధం చేపట్టామని,









స్కిల్స్ విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం వంటివి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు.

తొమ్మిది నెలల్లో రెట్టింపు ఎఫ్‌డీఐలు తీసుకొచ్చామని, 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు కూడా 200 శాతానికి పైగా పెరిగాయన్నారు. క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టేందుకు దేశంలో హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చినట్టు తెలిపారు. భారీ వృద్ధి, జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్ తదుపరి దశ.. భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించనున్నట్టు తెలిపారు.

దేశపు మొట్టమొదటి సమగ్ర కుల సర్వే చేపట్టామని, తెలంగాణ పౌరుల నుంచి పెద్ద ఎత్తున సానుకూలత లభించిందని సీఎం తెలిపారు. ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా హైదరాబాద్ అవతరించబోతోందని సీఎం తెలిపారు. ప్రజాస్వామ్యం, ఉదారవాద విలువలను పునరుద్ధరించామని, డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలను తమకు అప్పగించిన తెలంగాణ ప్రజలందరికీ, వారి నమ్మకానికి మరోసారి కృతజ్ఞతలు అంటూ సీఎం రేవంత్? ట్వీట్?లో పేర్కొన్నారు.

మరోవైపు ఆయన కాంగ్రెస్ లో ప్రవేశించిన నాటి నుంచి సీఎం అయ్యే వరకూ రేవంత్ విశ్రమించలేదు. ముఖ్యమంత్రి అయిన తరువాత తన దైన ముద్ర కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సామాన్యుడికి మేలు చేయాలనే పార్టీ నాయకత్వం ఆదేశంతో నిర్ణయాలు అమలు చేసారు. అటు పార్టీ, ఇటు ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ తన నాయకత్వ సమర్థత నిరూపించారు. హైకమాండ్ అంచనాలు.. తెలంగాణ ప్రజల ఆశలు నెరవేర్చే క్రమంలో రేవంత్ ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. కానీ, ఏడాది కాలం లోనే తెలంగాణలో కొత్త రికార్డులు నెలకొల్పారు. రేవంత్ పాలనలో సన్నాలు పండించిన రైతులకు బోనస్ అందిస్తున్నారు. 1947 నుంచి ఏ రాష్ట్రం లోనూ




లేని విధంగా తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరిగింది. రాష్ట్రంలో ఆక్రమణలకు గురవుతూ వస్తున్న సరస్సుల పునరుద్దరణ మొదలైంది. 40 ఏళ్ల తరువాత ఆక్రమణలు నిలిచిపోయాయి. ఎంతో ఘన చరిత్ర ఉన్నా నాటి పాలకు నిర్లక్ష్యంతో కలుషితమై .. నిరుపయోగంగా మారిన మూసీ నదిని 50 సంవత్సరాల తరువాత రేవంత్ పాలనలో కొత్త శోభ సంతరించుకుంటోంది. క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కోవడానికి..



రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అద్భుతమైన నగరంగా హైదరాబాద్ స్థిరమైన వృద్ధి సాధించేలా రేవంత్ పక్కా ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తున్నారు. దేశంలోనే తొలి సారిగా స్కిల్ యూనివర్సిటీని రేవంత్ ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద క్రీడా విశ్వవిద్యాలయం రేవంత్ నాయకత్వంలో ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి.

ప్రజలకు ఇచ్చిన హామీల అమలు లోనూ రేవంత్ ముందు వం-సలో నిలిచారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగం ఉన్న ఇళ్లకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అవుతోంది. హైదరాబాద్ లో కాలుష్యం



తగ్గించేందుకు నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ బస్సులను పూర్తిగా తొలగించి..వాటి స్థానంలో 3,000 ప్లస్ ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెడుతున్నారు. అదే విధంగా నగరంలోని బాపూ ఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ?హైదరాబాద్ నగర ప్రజల అవసరాలకు గోదావరి నుంచి తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్ ఖ్యాతి మరింత పెంచేలా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు ధీటుగా నాలుగో నగరం గా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధం అవుతోంది. రాష్ట్రంలో పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాల పిల్లలకు రేవంత్ ప్రభుత్వంలో ఆహారం కాస్మోటిక్ బడ్జెట్లు పెరిగాయి.

మహిళలకు రేవంత్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన నాటి నుంచి అండగా నిలుస్తున్నారు. కోటి మంది మహిళా కోటీశ్వరులను సృష్టించేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలను..మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకు రుణాలు అందిస్తున్నారు. రాష్ట్రంలో సర్వే నిర్వహిస్తూ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నారు. రెసిడెన్షియన్



పాఠశాలల నిర్వ హణ లో సంస్కరణలు ప్రవేశ పెట్టారు. దళిత, గిరిజన, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కొత్త క్యాంపస్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అవినీతికి చిరునామాగా మారిన ధరణి పోర్టల్ సంస్కరణ బాధ్యతలు ఎన్ఐసీకి అప్పగించారు. ముఖ్యమంత్రి అంటే సేవకుడు మాత్రమే అనేలా.. గత పాలకులకు భిన్నంగా సామాన్యులు కలిసే అవకాశం కల్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సామాన్యులు వెళ్లే వెసులుబాటు కల్పించారు.

పేదవాడి ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ. 10 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్‌కేర్ అమలవుతోంది. సామాన్యుల నుంచి వస్తున్న ప్రజా వాణి వినతుల్లో లో 5 లక్షల ప్రజా సమస్యల పరిష్కారం అయ్యాయి. ఇక, ప్రతి నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపు




కొనసాగుతోంది. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు రంగం సిద్ధం అవుతోంది. త్వరలోనే విగ్రహావిష్కరణ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ విగ్రహం రాష్ట్ర గౌరవం, సంస్కృతి, మరియు సంప్రదాయాలను ప్రతిబింబించేలా రూపు దిద్దుకుంటోంది. అదే విధంగా తెలంగాణకు ప్రత్యేక గీతం సిద్ధం అవుతోంది. తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తిని, గొప్పతనాన్ని, ప్రజల ఐక్యతను పునరుద్ఘాటించేలా కొత్త తెలంగాణ గీతం రూపొందిస్తున్నారు. ఈ గీతం ద్వారా రాష్ట్ర స్వాభిమానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక, నిత్యం 18 గంటలు పని చేసే ముఖ్యమంత్రిగా రేవంత్ గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల ను శ్రద్ధగా వింటూ.. పాలనలో మెరుగుదల లక్ష్యంగా ప్రజాభిప్రాయసేకరణ చేస్తూ.. ప్రజా పాలన అందిస్తుండటంతో తెలంగాణలో ప్రతీ ఒక్కరికీ భవిష్యత్ పైన నమ్మకం కలిగించటంలో సీఎం గా రేవంత్ తొలి ఏడాది సక్సెస్ గా నిలిచారు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 December: 2024 Issue:7



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# మహారాష్ట్ర సిఎంగా బాధ్యతలు చేపట్టిన ఫడ్నవిస్...

## డిప్యూటీలుగా షిండే...అజిత్ పవార్



**మహారాష్ట్రలో "మహాయుతి" కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. కూటమి ప్రభుత్వంలో బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మిత్రధర్మాన్ని పాటిస్తూ బీజేపీ అధిష్టానం శివసేన అధినేత ఏక్ నాథ్ శిండే, ఎన్సీపీ అగ్రనేత అజిత్ పవార్ లకు ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించింది.**

దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో జరిగిన ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్.. ఉప ముఖ్యమంత్రులుగా ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ తండ్రి గంగాధర్ ఫడ్నవీస్ జనసంఘ్, బీజేపీలో చురుగ్గా పని చేశారు. 1989లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించిన ఫడ్నవీస్ 22 ఏండ్ల వయసులోనే నాగ్‌పూర్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1997లో 27ఏండ్లకే మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయన.. 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2019 నవంబర్ 23న రెండోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అయితే, సరిపడా శాసనసభ్యుల బలం లేకపోవడంతో మూడు రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. 2022 జూన్‌లో శివసేనలో షిండే తిరుగుబాటు చేసి సీఎం సీఎంగా బాధ్యతలు చేపట్టారు. షిండే కేబినెట్‌లో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

తన తొలి సంతకం ఒక రోగికి ఆర్థిక సాయం అందించే దస్త్రంపై దేవేంద్ర ఫడ్నవీస్ చేశారు. పూణెకు చెందిన చంద్రకాంత్ అనే వ్యక్తి బోన్‌మ్యారో మార్పిడి చికిత్స కోసం గత కొంత కాలం ఎదురుచూస్తున్నాడు. అయితే తనకు చికిత్స చేసుకునే స్థోమత లేదు. దీంతో చంద్రకాంత్ భార్య సీఎం సహాయ నిధి నుంచి సహాయం కోసం చూస్తుండగా.. ఆ బాధితుడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించే ఫైల్‌పై దేవేంద్ర ఫడ్నవీస్ తొలి సంతకం చేశారు. ఇక ప్రమాణ స్వీకారం చేసి కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత.. తొలిసారి ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడారు.

గత రెండున్నరేళ్లలో మహారాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశామని.. ఇప్పుడు కూడా అలాగే కృషిచేస్తామని ఫడ్నవీస్ స్పష్టం చేశారు. పోస్టులు మారినా.. తమ డైరెక్షన్, స్పీడ్ అలాగే ఉంటుందని వెల్లడించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన మేరకు హామీలు పూర్తి చేస్తామని.. ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరిగిందని తాను భావించడం లేదని ఫడ్నవీస్ తేల్చి చెప్పారు. 2004లో కూడా 12 నుంచి 13 రోజుల పాటు కొత్త ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యం జరిగిందని గుర్తు చేశారు. ఇక 2009లో 9 రోజుల తర్వాత కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే మహాయుతి కూటమి గురించి.. దేవేంద్ర ఫడ్నవీస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సమయంలో అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. వీటి కోసం పెద్ద ఎత్తున సంప్రదింపులు జరగాల్సి ఉంటుంది కదా అని తెలిపారు. ఇక మహారాష్ట్ర మంత్రి పదవులను దాదాపు ఖరారు చేశామని.. ఇంకా కొంత మిగిలి ఉన్నారని చెప్పారు. ఇక మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ తనతో ఉన్నారని.. కేబినెట్ విస్తరణ, శాఖల కేటాయింపుపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో మంత్రుల పనితీరు ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని ఫడ్నవీస్ వివరించారు.






# నాలెడ్జ్‌హబ్‌గా ఆంధ్రప్రదేశ్...ముఖ్యమంత్రి చంద్రబాబు




అత్యాధునిక సాంకేతికత ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్‌హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడిరచారు. విశాఖపట్నంలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు. '1996లో ఐటీగురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్‌టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపువల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం. నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం. నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీ–యుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను. అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు. ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం. నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత



గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు. ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం. భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారని, మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్‌లో పని చేయవచ్చు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్ని తీసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు. తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగు మందులను తక్కువ సమయంలో పిచికారీ చేయడంతోపాటు అనర్థాన్ని తగ్గించవచ్చు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు' అన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నామని, అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకున్నామని అంటూ.. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తామన్నారు.



'గత ఐదేళ్ల అసమర్థ పాలన వల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దుతున్నాం. డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్‌లో ఉపాధిని సృష్టించడానికి కో–వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం. స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం. నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుంది. ప్రస్తుతం ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ విధానాన్ని కాన్క్లేవ్‌లో వివరించారు.



నమస్తే NRI.నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# NATS చికాగోలో ఘనంగా నాట్స్ బాలల సంబరాలు




**అమెరికాలో తెలుగుజాతి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ప్రతి ఏటా బాలల సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తోంది. తాజాగా చికాగోలో బాలల సంబరాలను విజయవంతంగా నిర్వహించింది. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ప్రతియేటా ఈ బాలల సంబరాలను ఓ సంప్రదాయంలా నాట్స్ వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తూ వస్తోంది.**

బాలల సంబరాల్లో భాగంగా తెలుగు విద్యార్థులకు అనేక పోటీలు నిర్వహిస్తోంది. బాలల్లో సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీసేలా నిర్వహించిన ఈ పోటీల్లో 150 మందికి పైగా చిన్నారులు సంస్కృతి, సృజనాత్మకతతో కూడిన ప్రదర్శనలతో తమ ప్రతిభ చూపించారు. బాలల సంబరాల పోటీల్లో తెలుగులో ఉపన్యాస పోటీలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత మ్యాథ్ బౌల్, ఆర్ట్ పోటీలు, ఫ్యాన్సీ డ్రస్ ప్రదర్శనలు, ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలతో ఆద్యంతం ఉత్సాహభరితంగా కొనసాగింది. బాలల సంబరాలకు వివిధ తెలుగు సంస్థల నుండి ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. ప్రతి విభాగంలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు. బాలల సంబరాలను విజయవంతం చేయడంలో తోడ్పడిన సలహాదారులు, స్వచ్ఛంద సేవకులు, న్యాయనిర్ణేతలు, తల్లిదండ్రులు, ముఖ్యంగా చిన్నారులకు చికాగో చాప్టర్ కోఆర్డినేటర్ వీర తక్కెళ్లపాటి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అందరి సహకారం, కృషి, అంకితభావం వల్ల నాట్స్ బాలల సంబరాలు దిగ్విజయంగా జరిగాయని అన్నారు. చిన్నారుల్లో ప్రతిభను ప్రోత్సాహించేందుకు నాట్స్ బాలల సంబరాల పోటీలు దోహద పడతాయని నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి అన్నారు. పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులని అభినందించారు.

బాలల సంబరాలను దిగ్విజయం చేయడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరిని నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అభినందించారు. పోటీల్లో మహిళా జట్టు చేసిన విశేష కృషిని నాట్స్ నిర్వాహకులు ప్రశంసించారు. తెలుగు ఉపన్యాస పోటీ నిర్వహణలో హవేళ, సిరి ప్రియ, భారతి కేశనకుర్తి మ్యాథ్ బౌల్ నిర్వహణలో చంద్రిమ దాది, ఆర్ట్ పోటీకి కిరణ్మయి గుడపాటి నృత్య ప్రదర్శనలకు బిందు, లక్ష్మి ఫ్యాన్సీ డ్రస్ పోటీల నిర్వహణ కోసం రోజా చేసిన కృషికి నాట్స్ చికాగో టీం ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. చికాగో చాప్టర్ కోఆర్డినేటర్లు-నరేంద్ర కడియాల, అంజయ్య వేలూరు, శ్రీనివాస్ ఎక్కుర్తి, ఈశ్వర్ వడ్లమన్నాటి, మహేష్ కిలారుతో పాటు అంకితభావంతో పనిచేసిన వాలంటీర్ల మాధురి పాటిబండ్ల, బిందు బాలినేని, రవి బాలినేని, రామ్ కేశనకుర్తి, శ్రీనివాస్ పిల్ల, పాండు చెంగలశెట్టి, నవాజ్, గోపిలకు నాట్స్ జాతీయ నాయకత్వం ధన్యవాదాలు తెలిపింది. బాలల సంబరాలకు సహకరించిన నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిడికిటి, నాట్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆర్‌కె బాలినేని, హరీష్ జమ్ముల, ఇమ్మాన్యుయేల్ నీల, కిరణ్ మందాడి, రవి తుమ్మల, కిషోర్ నారే, మురళి మేడిచెర్ల, రాజేష్ కాండ్రు, నాట్స్ బోర్డ్ మాజీ సభ్యులు మూర్తి కొప్పాక, మహేష్ కాకర్ల, శ్రీనివాస్ అరసాడ, శ్రీనివాస్ బొప్పన తదితరులకు చికాగో నాట్స్ బోర్డు చాప్టర్ జట్టు కృతజ్ఞతలు తెలిపారు. బాలల సంబరాలకు ప్రాథమిక స్పాన్సర్ గా వ్యవహరించి, అందరికీ ఎంతో రుచికరమైన భోజనం అందించిన బౌల్ ఓ బిర్యానీ వారికి నిర్వాహకులు చికాగో నాట్స్ టీం ధన్యవాదాలు తెలిపింది.

# ఓమహాలో నాట్స్ ప్రస్థానానికి శ్రీకారం

అమెరికాలో తెలుగుజాతికి అండగా నిలుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తెలుగువారికి మరింత చేరువ అవుతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓమాహాలో నాట్స్ తన ప్రస్థానానికి శ్రీకారం చుట్టింది. ఓమాహాలోని నవాబీ హైదరాబాద్ హౌస్‌లో నాట్స్ చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఓమహాలో నాట్స్ చాప్టర్ కో ఆర్డినేటర్‌గా మురళీధర్ చింతపల్లికి నాట్స్ బోర్డు బాధ్యతలు అప్పగించింది. శ్రీనివాస్ మల్లిపుడి జాయింట్ కో ఆర్డినేటర్ పదవి వరించింది. మహిళా సాధికారిత శ్రీదేవి కమ్మ, విరాళాల సేకరణ,




సభ్యత్వం ప్రదీప్ సోమవరపు, వెబ్ అండ్ మీడియా శ్రీనివాసరావు, క్రీడలు సత్యనారాయణ పావులూరి, కార్యక్రమాల నిర్వహణ కృష్ణ చైతన్య రావిపాటిలకు నాట్స్ బాధ్యతలు అప్పగించింది. మనం చేసే సేవే కార్యక్రమాలే మనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తాయని నాట్స్ ఓమహా చాప్టర్ సభ్యులు సరికొత్త సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్కో అధ్యక్షుడు మదన్రా పాములపాటి కోరారు. నాట్స్ చేపట్టే సేవా కార్యక్రమాలు మన పిల్లలతో సహా భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని అన్నారు. ఓమహాలో తెలుగు వారిని ఐక్యం చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని నాట్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ భాను ధూళిపాళ్ల అన్నారు. ఓమహాలో తెలుగువారికి ఏ కష్టం వచ్చినా నాట్స్ ఉందనే భరోసా ఇచ్చే విధంగా నాట్స్ సభ్యులు, వాలంటీర్లు కృషి చేయాలని కోరారు. నాట్స్ డాక్టర్స్ హెల్ప్ లైన్ అందించిన సెకండ్ ఓపీనియన్స్ ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చిందని భాను ధూళిపాళ్ల వివరించారు. నాట్స్ మెంబర్‌షిప్ నేషనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ బాలినేని ఒమాహా బృందాన్ని అభినందించారు. ఓమహా బృందాన్ని అందరికి పరిచయం చేశారు. ఓమహాలో నాట్స్ చాప్టర్‌ను స్థానికంగా ఉండే తెలుగు వారందరిని కలుపుకుని ముందుకు సాగుతుందని నాట్స్ ఓమహా చాప్టర్ కోఆర్డినేటర్ మురళీధర్ చింతపల్లి అన్నారు.. నెబ్రాస్కా విశ్వవిద్యాలయం నుండి తెలుగు ప్రొఫెసర్లు స్థానిక సంస్థల నుంచి సీనియర్ తెలుగు నాయకులతో కూడిన విద్యార్థి కెరీర్ కౌన్సెలింగ్ బృందాన్ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రావుల భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి శ్రీనివాసరావు మల్లిపూడి కృతజ్ఞతలు తెలిపారు. రావు చిగురుపాటి, హిందూ దేవాలయం అధ్యక్షుడు సుందర్ చొక్కర, ప్రొఫెసర్ డాక్టర్ ఫణిలు తమను నాట్స్ జాతీయ నాయకత్వంలో భాగస్వామ్యం చేసినందుకు నాట్స్ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.


RADHEY
GROUP
BUILT ON TRUST
Make Your Big Move
WITH THE PIONEERS OF BACKYARD VILLAS &
KID-VENTURE HOMES IN HYDERABAD.
NRI FRIENDLY INVESTMENT OPTIONS
EXCITING COMMUNITIES
IN THRIVING LOCATION
VELIMELA,KOLLUR
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9100 76 76 76
Rera No: P01100006237
www.radheyconstructions.com/skye
RADHEY skye
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 52 52 52
Rera No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com

# నాట్స్ హైవే దత్తత కార్యక్రమం




అమెరికాలో తెలుగు వారి కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ .. అమెరికన్ సమాజంలో సామాజిక బాధ్యతను విద్యార్థులకు అలవర్చే దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నాట్స్ హైవే దత్తత కార్యక్రమాన్ని చేపట్టింది. నాట్స్ చికాగో విభాగం నిర్వహించిన ఈ హైవే దత్త కార్యక్రమంలో నాట్స్ సభ్యులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని హైవేను శుభ్రం చేశారు. అమెరికాలో సామాజిక సంస్థలు రోడ్లను, పబ్లిక్ ప్లేస్‌లను దత్తత తీసుకుని వాటిని శుభ్రం చేస్తుంటాయి. నాట్స్ కూడా ఇందులో నేనుసైతం అంటూ రంగంలోకి దిగింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అడాప్ట్ హైవే కార్యక్రమాన్ని నాట్స్ నిర్వహిస్తూ వస్తుంది. చికాగోలో నిర్వహించిన ఈ హైవే దత్తత కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్కని సమాజం కోసం స్వచ్ఛందంగా పనిచేసేలా భావితరాన్ని ప్రోత్సాహించారు. ఇలా సమాజం కోసం విద్యార్థులు వెచ్చించిన సమయాన్ని అక్కడ కాలేజీలు కూడా పరిగణనలోకి తీసుకుంటాయి. నాట్స్ హైవే దత్తత కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలరందని నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి అభినందించారు. చికాగో చాప్టర్ కోఆర్డినేటర్లు నరేంద్ర కడియాల, అంజయ్య వేలూరు, వీర తక్కెళ్లపాటిలు చక్కటి ప్రణాళిక, సమన్వయంతో హైవేను పరిశుభ్రం చేయడంలో కీలక పాత్ర పోషించారు. చికాగో చాప్టర్ సభ్యులు ఈశ్వర్ వడ్లమన్నాటి, మహేష్ కిలారు, శ్రీనివాస్ ఎక్కుర్తి, రమేష్ జంగాల, దివాకర్ ప్రతాపుల, సునీల్ ఎస్, నిపున్ శర్మలు ఈ హైవే దత్తతకు చక్కటి మద్దతు, సహకారం అందించారు.

భావితరాలకు ఎంతో ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమం కోసం చికాగో చాప్టర్‌కి దిశా నిర్ధేశం చేసిన నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిడికిటి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆర్‌కే బాలినేని, హరీష్ జమ్ముల, ఇమ్మాన్యుయేల్ నీల, మాజీ బోర్డు సభ్యులు మూర్తి కొప్పాక, శ్రీని అరసాడ, శ్రీనివాస్ బొప్పనలకు నాట్స్ చికాగో విభాగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంచే ఎంతో ఉపయుక్తమైన హైవే దత్తత కార్యక్రమాన్ని చేపట్టిన నాట్స్ చికాగో విభాగాన్ని నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని ప్రత్యేకంగా అభినందించారు.

# టాంటెక్స్ తెలుగు సాహిత్య వేదిక 208వ సాహిత్య సదస్సు

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) సాహిత్య వేదిక 'నెల నెలా తెలుగు వెన్నెల' 208 వ సాహిత్య సదస్సు "తెలుగు భాషా సాహిత్యాలు- సమకాలీన సందిగ్ధ సమస్యలు" అంశంపై నవంబర్ 24న డాలస్ పురము నందు ఘనంగా నిర్వహించబడింది. శ్రీ లెనిన్ వేముల "హిమగిరి తనయే హేమలతే" ప్రార్థనా గీతం తో సభారంభమయ్యింది. పాలక మండలి సభ్యులు మరియు సాహిత్య వేదిక సమన్వయకర్త శ్రీ దయాకర్ మాడా స్వాగతోపన్యాసం చేసి,'మాసానికో మహనీయుడు' శీర్షిక లో గణిత బ్రహ్మ లక్కోజు సంజీవరాయ శర్మ గారి పాండిత్య ప్రతిభావిశేషాలను సభకు పరిచయం చేశారు.

'మన తెలుగు సిరి సంపదలు' శీర్షికన డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి పద ప్రహేళికల కార్యక్రమం రసవత్తరంగా సాగింది. శ్రీ లెనిన్ వేముల గారు గుర్రం జాషువా "గబ్బిలం" పద్య గానం సాహితీ ప్రియులను ఆకట్టుకుంది. తరువాత ప్రముఖ రచయిత శ్రీ సత్యం మందపాటి గారు శ్రీ మధురాంతకం రాజారాం గారి తోనూ,శ్రీ నరేంద్ర గారితోనూ తన జ్ఞాపకాలను పంచుకొన్నారు. మధురాంతకం రాజారాం గారి మేనల్లుడు శ్రీ భాస్కర్ పులికల్ గారు శ్రీ మధురాంతకం రాజారామ్ గారితో తన అనుబంధాన్ని తెలియజేయడంతో పాటు తన బావ శ్రీ మధురాంతకం నరేంద్ర గారితో తన రచనల ప్రయాణాన్ని విశదీకరించడం జరిగింది. నేటి ముఖ్య అతిథి ఆచార్య మధురాంతకం నరేంద్ర మాట్లాడుతూ తన తండ్రి శ్రీ మధురాంతకం రాజారాం తెలుగు, ఆంగ్లభాషలలో రచయిత, కథకులు కావడంతో తెలుగు భాషా సాహిత్యం పై మక్కువ పెంచుకొని తాను విద్యార్థి దశలోనే కథలు రాయడం మొదలు పెట్టినట్లు తెలిపారు.కథ చదివే ప్రతి వ్యక్తిలో తద్వారా మన సమాజంలో ఒక సకారాత్మకమైన మార్పు తీసుకురావాలనేది తన ఆకాంక్ష గా పేర్కొన్నారు.తన తండ్రి పేరు మీదుగా "కథాకోకిల" అనే పురస్కారాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఏడాది కొందరు మంచి రచయితలను సత్కరించడాన్ని అలవాటుగా చేసుకున్నానని తెలిపారు.

భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించబడడంతో భాషకి జరిగిన




జరుగుతున్న నష్టాలను సోదాహరణంగా వివరిస్తూ తొండనాడు చరిత్ర ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సగం చిత్తూరు జిల్లా, స్వర్ణముఖి నదికి దక్షిణంగా ఉండే నెల్లూరు జిల్లా, తమిళనాడులోని చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాడు, దక్షిణ ఆర్కాడు జిల్లాలు, చెన్నయ్, పాండిచ్చేరి నగరాలు కలిగిన ప్రాంతం తొండనాడుఅనీ రెండు వేల ఏళ్లనాటి తమిళ సంగ సాహిత్యంలో తొండనాడు ప్రస్తావన ఉందనీ తొండనాడు ప్రాంతంలోని తమిళ, తెలుగు రచయితల రచనలను పరిశీలించినపుడు తెలుగు తమిళ భాషలు పెనవేసుకొని ఉండడాన్ని గమనించవచ్చునన్నారు. మననుండి విడిపోయినప్పటికీ ప్రస్తుత తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చి,నాగర్ కోయిలు,తూత్తుకుడి,శ్రీ విల్లి పుత్తూరు ,మదురై, తంజావూరు, తిరువాయూరు, కోసూరు,ప్రాంతాల్లో ఇప్పటికీ తెలుగు మాట్లాడే వారి సంఖ్య అధికముగా ఉందన్నారు. తెలుగు తమిళ భాషలు రెండూ వారి దైనందిన జీవితంలో భాగం కావడం గమనించదగిన విషయమన్నారు. అదేవిధంగా మాండలిక భాష రచనలను ప్రస్తావిస్తూ అందరికీ అర్థమయ్యే భాషలో వ్రాయడమే ఉత్తమ విధానమని అన్నారు. తరువాత శ్రీ మధురాంతకం రాజారామ్ గారితో అమెరికాలో అనుభవాలను డాక్టర్ బోయారెడ్డి గారు సాహితీ ప్రియులతో పంచుకొన్నారు. సంస్థ పూర్వాధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ తోటకూర ,ఉపాధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి , శ్రీ చంద్రహాస్ మద్దుకూరి,డాక్టర్ కోట సునీల్ ,శ్రీ గోవర్ధనరావు నిడిగంటి శ్రీ నరేంద్ర గారి ప్రసంగంపై తమ తమ ప్రతిస్పందనలు తెలియచేశారు.

తరువాత ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ సతీష్ బండారు, తదుపరి అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి, పాలకమండలి ఉపాధిపతి శ్రీ హరి సింహం మరియు సంస్థ సమన్వయ కర్త శ్రీ దయాకర్ మాడ నేటి ముఖ్య అతిథి శ్రీ మధురాంతకం నరేంద్ర గారికి టాంటెక్స్ సంస్థ తరపున సన్మాన పత్ర జ్ఞాపికను చదివి వినిపించి సన్మానించడం జరిగింది.

ఇంతమంది సాహితీప్రియుల మధ్య తనకు జరిగిన ఈ సన్మానం అద్భుతమైన అనుభూతిని మిగిల్చిందని పేర్కొంటూ ఆచార్య మధురాంతకం నరేంద్ర తన కృతజ్ఞతను వెలిబుచ్చారు. సభలో ప్రత్యక్షంగా మరియు అంతర్జాలంలో అనేక మంది సాహితీ ప్రియులు పాల్గొనడంతో సదస్సు విజయవంతమైంది. శ్రీ దయాకర్ మాడ వందన సమర్పణ గావించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ సతీష్ బండారు, తమ అధ్యక్షోపన్యాసంలో,సంస్థ పూర్వాధ్యక్షులకూ , సంస్థ ఔన్నత్యానికి ఆర్థికంగా తోడ్పడుతున్న దాతలకూ ,ఇంకా ఈ కార్యక్రమానికి

# ముగిసిన '9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు'




వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమె, ఆంధ్ర కళా వేదిక సంయుక్త నిర్వహణలో ఖతార్ దేశ రాజధాని దోహాలో నవంబర్ 22-23, 2024 తేదీలలో జరిగిన 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుఘనంగా ముగిసాయి. మధ్య ప్రాచ్య దేశాలలో జరిగిన తొలి తెలుగు సాహితీ సదస్సుగా 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్' లో స్థానం సంపాదించుకుంది. 9 తెలుగు సంస్థల సహకారంతో నిర్వహింపబడిన ఈ చారిత్రాత్మక సదస్సుకు ప్రధాన అతిథిగా భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు విచ్చేశారు. ఖతార్ లో భారతదేశ రాయబారి శ్రీ విపుల్ కూడా సదస్సుకు హాజరై నిర్వాహకులను అభినందించారు. అమెరికా, భారత దేశం, ఉగాండా, స్థానిక అరబ్ దేశాలతో సహా 10 దేశాల నుంచి రెండు రోజుల పాటు సుమారు 200 మంది తెలుగు భాషా, సాహిత్యాభిమానులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

సుమారు 18 గంటల సేపు 60 కి పైగా సాహిత్య ప్రసంగాలు, 30 మంది స్వీయ కవిత, కథా పఠనం, 34 నూతన తెలుగు గ్రంథాల ఆవిష్కరణ, మధ్యప్రాచ్య దేశాలలో తెలుగు ఉపాధ్యాయులకు సత్కారం, సినీ సంగీత విభావరి, స్థానిక దోహా కళాకారులు, చిన్నారుల నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్, ఎన్నారై శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సదస్సుకు ప్రత్యేక అభినందనలు వీడియో సందేశం రూపంలో తెలియజేశారు. రాధిక మంగిపూడి (ముంబై), విక్రమ్ సుఖవాసి (దోహా) ప్రధాన నిర్వాహకులుగా, శాయి రాచకొండ (హ్యూస్టన్), తుమ్మల, చూడామణి ఫణిహారం మొదలైన వ్యాఖ్యాతలు 14 ప్రసంగ వేదికలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత్తలు డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, కవి జొన్నవిత్తుల, వామరాజు సత్యమూర్తి, అద్దంకి శ్రీనివాస్, కవి మౌనశ్రీ మల్లిక్, రాజ్యశ్రీ కేతవరపు, అత్తలూరి విజయలక్ష్మి, చెరుకూరి రమాదేవి, కలశపూడి శ్రీనివాస రావు, గంటి భానుమతి, గరికిపాటి వెంకట ప్రభాకర్, బి.వి. రమణ, ప్రభల జానకి, విశ్వవిద్యాలయ వినిపించారు.

వరంగల్ కి చెందిన ప్రొ. రామా చంద్రమౌళి గారికి వంగూరి ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది, సదస్సులో భాగంగా శ్రీమతి బులుసు అపర్ణ చేసిన అష్టావధానం అందరినీ ప్రత్యేకంగా అలరించడమే కాకుండా, మధ్య ప్రాచ్య దేశాలలోనే జరిగిన తొలి అష్టావధానంగా రికార్డ్ ను సృష్టించింది. రెండవ రోజు సాయంత్రం జరిగిన ముగింపు సభలో నిర్వాహకుల







వంశీ రామరాజు (హైదరాబాద్) దోహా ఆంధ్ర కళా వేదిక కార్యవర్గ సభ్యులైన సాయి రమేశ్ నాగుల, దాసరి రమేశ్, శేఖరం.ఎస్. రావు, గోవర్ధన్ అమూరు, ఆరోన్ మనీష్ మొదలైనవారు, శ్రీ సుధ బాసంగి, శిరీష్ రామ్ బవిరెడ్డి, రజని ఆచార్యులు అయ్యగారి సీతారత్నం, శరత్ జ్యోత్స్నా రాణి, త్రివేణి వంగారి, దేవీ ప్రసాద్ జువ్వాడి, కట్టా నరసింహా రెడ్డి, సినీ నిర్మాతలు వై.వి. ఎస్. చౌదరి, మీర్ అబ్దుల్లా, నాట్య గురువు ఎస్.పి. భారతి మొదలైన వక్తలు, కవులు వైవిధ్యమైన అంశాల మీద తమ సాహిత్య ప్రసంగాలను, స్వీయ రచనలను తరపున వందన సమర్పణ కార్యక్రమంలో వదాన్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. దుబై, అబుదాబి, బెహ్రైన్, ఒమాన్, ఖతార్ తదితర ప్రాంతాల తెలుగు సంఘాల అధ్యక్షులు తెలుగు భాషా, సాహిత్యాల పెంపుదలకి తమ వంతు కృషి చేస్తామని వివరించారు.



# "మన భాష - మన యాసపై తానా సదస్సు

తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో "నెల నెలా తెలుగు వెలుగు" పేరిట నిర్వహిస్తున్న 74వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశం "మన భాష – మన యాస – మాండలిక భాషా అస్తిత్వం" అనే వైభవంగా జరిగింది. తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు కార్యక్రమంలో పాల్గొంటున్న అతిథులందరకు ఆత్మీయ స్వాగతం పలికి వివిధ ప్రాంతాల మాండలిక భాషలు వాటి సొగసును సోదాహరణంగా వివరించారు. తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ "కేవలం మన తెలుగు రాష్ట్రాలలోనే గాక తెలుగునేలనుండి తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర మొదలైన రాష్ట్రాలతో పాటు శ్రీలంక, మయన్మార్, మారిషస్ మొదలైన దేశాలకు వలసవెళ్ళిన తెలుగు కుటుంబాలవారు కూడా వివిధ రకాల యాసలతో తెలుగు భాషను సజీవంగా ఉంచడానికి శతాబ్దాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. మాండలిక భాషలోఉన్న సహజ సౌందర్యం నిరాదరణకు, నిర్లక్ష్యానికీ గురికాకుండా అస్తిత్వం నిలుపుకుంటూ మాండలిక భాషలో ఎంతో సాహిత్య సృజన చేయవలసిన అవసరం ఉందన్నారు."

మన దేశంలోనే ఒక లంబాడీ గిరిజన మహిళ ఒక విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా ఎన్నికకాబడిన తొలి మహిళ 'వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ' ఉపకులపతి ఆచార్య డా. సూర్యా ధనంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని "ఇలాంటి ముఖ్యమైన అంశంమీద సమావేశం నిర్వహిస్తున్న తానా ప్రపంచసాహిత్యవేదిక కృషిని అభినందిస్తూ, మాండలిక




భాషలతో పాటు, లిపిలేని లంబాడీ భాషల లాంటి భాషలకు లిపిని కల్పించి పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లిపి ద్వారా ఆయా తెగల జీవన విధానం, ఆచార వ్యవహారాలను సజీవంగా చిత్రీకరించవచ్చు అన్నారు."విశిష్టఅతిథిగా పాల్గొన్న సుప్రసిద్ధ రచయిత, ఆంధ్రప్రదేశ్ పూర్వ భాషా, సాంస్కృతిక శాఖా నిర్దేశకులు డా. డి. విజయభాస్కర్ 'ఉత్తరాంధ్ర యాస' అస్తిత్వంపై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల ప్రజల యాసల మాధుర్యాన్ని, ఆ సాహిత్య సృజనచేసిన ఆయా ప్రాంత కవుల, రచయితల పాత్రను వివరించారు.

లిపిలేని "రెల్లి" జాతికి చెందిన ప్రముఖ రచయిత మంగళగిరి ప్రసాదరావు పారిశుద్ధ్య కార్మికులుగా రెల్లి కులస్తులు చేస్తున్న సేవ, రెల్లి భాషకు లిపి కల్పిస్తేనే, ఇంకా ఎక్కువ సాహిత్యం వస్తేనే, వారి జీవనవిధానం పైన యితరులకు అవగాహన కలుగుతుంది అన్నారు. విద్యారంగంలో 50కు పైగా డిగ్రీలు సాధించిన అరుదైన విద్యావేత్త, వృత్తిపరంగా మానసిక వైద్యనిపుణులు, రాజమహేంద్రవరంవాసి, 'అర్థం-పర్థం' అనే శీర్షికతో ఇప్పటికే ఏడువందలకు పైగా ఎపిసోడ్స్ రాసిన తెలుగు భాషాభిమాని డా. కర్రి రామారెడ్డి చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

ప్రముఖ రచయిత, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. చింతకుంట శివారెడ్డి రాయలసీమ మాండలికంలో నిత్యం వాడుకలోఉండే అనేక పదాలకు అర్థాలు, వాటి విశిష్టతను ఆసక్తికరంగా పంచుకున్నారు. తెలంగాణ ప్రాంత వాసి, ప్రస్తుతం కాశీ హిందూ విశ్వవిద్యాలయం, వారణాశిలో భాషాశాస్త్రంలో సహాయాచార్యులుగా ఉన్న డా. గట్ల ప్రవీణ్ తెలంగాణా భాషా మాధుర్యాన్ని, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మాండలిక భాషల వ్యత్యాసాలను సోదాహరణంగా వివరించారు.

తానా ప్రపంచసాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో వేర్వేరు ప్రాంతాల ప్రజల మాండలిక భాషను ఒకే వేదికమీద ఒకేసారి సమీక్షించడం ఒక్క తానా ప్రపంచసాహిత్యవేదికకు మాత్రమే సాధ్యమైంది అన్నారు. ఎంతో సమయం వెచ్చించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి ధన్యవాదాలు తెలిపారు.



# లండన్‌లో ఘనంగా 'తాల్' బాలల దినోత్సవం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో లండన్ బరో ఆఫ్ హౌన్స్, ఫెల్తాం అసెంబ్లీ హాల్‌లో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. సుమారు 500 మందికి పైగా హాజరైన ఈ కార్యక్రమంలో తాల్ కల్చర్ సెంటర్ (టీసీసీ)లో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఇతర చిన్నారులు సంగీతం, సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. పర్యావరణ పరిరక్షణ అంశంతో ప్రదర్శించిన లఘు నాటిక సందేశాత్మకంగా ఉండటం పిల్లలు, పెద్దలను ఆకట్టుకుంది. భాషను ప్రోత్సహిస్తూ చిన్నారులకు తెలుగు భాషా పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఈ వేదికపై బహుమతులు ప్రదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హౌన్స్‌లో మేయర్ కౌన్సిలర్ కారెన్ స్మిత్ ప్రసంగిస్తూ తాల్ చేస్తున్న సేవలను కొనియాడారు. తాల్ స్వచ్ఛంద కార్యకర్తలు సంవత్సరం పొడవునా నిర్వహించే వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు అందరితో కలిసి జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దిన తాల్ కల్చర్ టీమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కల్చర్ ట్రస్టీ శ్రీదేవి ఆలెద్దుల మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కల్చర్ టీమ్ సభ్యులకు, రాయ్ బొప్పనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వయసుతో భేదం లేకుండా అందరూ ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నడిపించటం సంతోషదాయకమన్నారు. ఇది తోటి పిల్లలకు ఆదర్శం కావాలని కోరారు. ట్రస్టీ అశోక్ మాడిశెట్టి తాల్ కల్చర్ సెంటర్‌లో నిర్వహించే తెలుగు భాష, సంస్కృతికి సంబంధించిన శిక్షణా తరగతుల గురించి తెలియజేశారు. సంస్థ ఛైర్మన్ రవి సబ్బా, ఇతర ట్రస్టీలు, అనిల్ అనంతుల, కిరణ్ కప్పెట, వెంకట్ నీల, రవి మోచెర్ల ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నేషనల్ అమెరికా మిస్ పోటీల్లో సత్తా చాటిన తెలుగు అమ్మాయి హన్సిక



తెలుగు జాతి కీర్తి పతాకాన్ని అమెరికాలో ఎగుర వేశారు అచ్చమైన తెలుగు అమ్మాయి హన్సిక నసనల్లి. నేషనల్ అమెరికా మిస్ పోటీల్లో ఆమె విజేతగా నిలిచి అమెరికా తెలుగు వైభవాన్ని చాటారు. జూనియర్ టీన్ కేటగిరీల్లో జరిగిన ఈ పోటీల్లో అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి దాదాపు 118 మంది పోటీ పడ్డారు. ఈ పోటీల్లో తెలుగు అమ్మాయి హన్సిక నసనల్లి నేషనల్ అమెరికన్ మిస్ జూ. టీన్‌గా నిలిచి కిరీటం అందుకున్నారు. ఇవే కాకుండా హన్సిక గత రెండు సంవత్సరాలుగా యూఎస్ఏ నేషనల్ లెవెల్ యాక్టింగ్ పోటీల్లో గెలిచారు. అకడమిక్ అచీవ్‌మెంట్ విన్నర్ అవార్డుని కూడా కైవసం చేసుకున్నారు. క్యాజువల్ వేర్ మోడల్ విన్నర్ కిరీటాన్ని కూడా ఆమె సొంతం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే భరతనాట్యాన్ని నేర్చుకుని అరంగేట్రం చేసి అందరినీ ఆకట్టుకున్న హన్సిక ఆరేళ్ల నుంచి ఈ పోటీల్లో పాల్గొంటూ ఇప్పటికి నాలుగు సార్లు విజేతగా నిలిచారు. నేషనల్ అమెరికన్ మిస్, ఇంటర్నేషనల్ జూ. మిస్, ఇంటర్నేషనల్ యూనైటెడ్ మిస్, యూఎస్ఏ ఇండియన్ మిస్ పెజంట్ పోటీల్లో గెలిచి సత్తా చాటారు.

# అలరించిన తెలుగు కళా సమితి 40వసంతాల వేడుకలు

న్యూజెర్సీలో ఉన్న తెలుగువారి వేదిక తెలుగు కళాసమితి వారి 40 వసంతాల వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఈ సంబరాలు సాగాయి. మన్నవ సుబ్బారావు, ఉపేంద్ర చివుకుల, బ్రిడ్జ్ వాటర్ టెంపుల్ అధ్యక్షులు మోహన్ రావు మైనేని, శంకరమంచి రఘుశర్మ, స్వాతి అట్లూరిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మ్యూజికల్ నైట్, ఫ్యాషన్ షో, సాహిత్య పోటీలు జరిగాయి. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రముఖ కమెడియన్ శివారెడ్డి మిమిక్రీ ప్రదర్శనతో పాటు సింగర్లు భరద్వాజ్, సంగీత దర్శకుడు చరణ్ పాకాల లైవ్ ప్రోగ్రాం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మధు అన్నా మాట్లాడుతూ.. ఒక జాతి అస్తిత్వాన్ని, ప్రత్యేకతను చాటిచెప్పేది మాతృభాషేనని గుర్తించాలన్నారు. "మాతృభాషను విస్మరించిన ఏ జాతి మనుగడ సాగించలేదు. తెలుగు సంస్కృతి, వారసత్వాన్ని ఇక్కడి పిల్లలకు అందించడమే మా సంస్థ ప్రధాన లక్ష్యం. అందుకే అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ఇక్కడ పిల్లలకు నేర్పిస్తున్నాం. మా పిల్లలు ఏ భాషలో చదువుకున్నా వారికి చక్కటి తెలుగు నేర్పిస్తున్నాం. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలున్న వారి సమాచారాన్ని తెలుగుజ్యోతి సంచిక ద్వారా తెలియజేస్తాం" అన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. "ప్రవాస తెలుగువారు పండుగలు, ఇతర వేడుకలను క్రమం తప్పకుండా జరుపుతున్నారు. తెలుగుతనాన్ని ఒక వేదికపైకి తీసుకువచ్చి తెలుగుభాషకు, తెలుగుజాతికి గుర్తింపు తెస్తున్నారు. భాషను చంపేసే తరంగా మనం మిగలకూడదు. మాతృభాష మృతభాష కాకుడదని తెలుగు కళాసమితి సంస్థ బాగా కృషిచేస్తోంది" అని తెలిపారు. అనంతరం ఉపేంద్ర చివుకుల మాట్లాడుతూ.. భాష, ఆచార వ్యవహారాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తెలుగు కళా సమితి వారు చేస్తున్న సామాజిక, సాంస్కృతిక సేవను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శేషగిరి కంభంమెట్టు, ప్రసాద్ పూటుకూరి, వాణి కూనిశెట్టి, లత మాడిశెట్టి, దాము గేదెల, వాసిరెడ్డి రామకృష్ణ, మందాడి శ్రీహరి, భీమినేని శ్రీనివాస్, భాను మాగులూరి, రమేష్ అవిర్నేని, లోకేందర్ గిర్కాల, అరుంధతి శాకవల్లి, వెంకట సత్య తాతా, వరలక్ష్మి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. దాదాపు వెయ్యి మందికి పైగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.







# న్యూజెర్సీలో మాటా ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

మన అమెరికా తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో న్యూజెర్సీలోని సాయిదత్త పీఠం, కల్చరల్ సెంటర్ వద్ద ఫ్రీ హెల్త్ స్క్రీనింగ్ సేవలు నిర్వహించారు. సాయిదత్త పీఠం నిర్వాహకులు రఘు శంకరమంచి జ్యోతి ప్రజ్వల న చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాటా వాలంటీర్ వైద్యులు, జనరల్ హెల్త్ స్క్రీనింగ్, కంటి పరీక్షలు ( ఎస్ఎస్ఏఐ సహకారంతో) ఉచిత మందులు ఫ్లూ షాట్స్ అందజేశారు. బటర్ ఫ్లై సెంట్రల్ ఫార్మసీల సహకారంతో మందులు పంపిణీ చేశారు. పలువురు ఎన్నారైలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.

కార్యక్రమానికి అతిథులుగా ఎడిసన్ కౌన్సిల్ అధ్యక్షుడు నిష్ పటేల్, సాకేత్ చదలవాడ, ఎస్‌డీపీ చైర్మన్ రఘు శర్మ శంకరమంచి తదితరులు పాల్గొన్నారు. ఫ్రీ హెల్త్ స్క్రీనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంలో మాటా కోర్ టీమ్ సభ్యులు నగేష్ చిలకపాటి, టోనీ జన్ను, డాక్టర్ సరస్వతి లక్కసాని, కళ్యాణి బెల్లంకొండ, మాటా ఎగ్జిక్యూటివ్ టీమ్, ఇతర సభ్యులు కీలక పాత్ర పోషించారు. పలువురు విద్యార్థులు, యువత వాలంటీర్స్‌గా తమ సేవలను అందజేశారు. వారి సేవలను గుర్తిస్తూ మాట టీమ్ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

కార్యక్రమానికి అతిథులుగా ఎడిసన్ కౌన్సిల్ అధ్యక్షుడు నిష్ పటేల్, సాకేత్ చదలవాడ, ఎస్‌డీపీ చైర్మన్ రఘు శర్మ శంకరమంచి తదితరులు పాల్గొన్నారు. ఫ్రీ హెల్త్ స్క్రీనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంలో మాటా కోర్ టీమ్ సభ్యులు నగేష్ చిలకపాటి, టోనీ జన్ను, డాక్టర్ సరస్వతి లక్కసాని, కళ్యాణి బెల్లంకొండ, మాటా ఎగ్జిక్యూటివ్ టీమ్, ఇతర సభ్యులు కీలక పాత్ర పోషించారు. పలువురు విద్యార్థులు, యువత వాలంటీర్స్‌గా తమ సేవలను అందజేశారు. వారి సేవలను గుర్తిస్తూ మాట టీమ్ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మాటా వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ గనగోని మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఫ్రీ హెల్త్ స్క్రీనింగ్ సేవలు ఏర్పాటు చేసినట్లు అన్నారు. అట్లాంటాలో ప్రతి వారం, న్యూజెర్సీలో ప్రతి నెల వైద్య సేవలు కొనసాగుతాయని తెలిపారు. ఇది తాత్కాలికం కాదని, దీర్ఘకాలిక నిబద్ధత అని అన్నారు. ప్రతి నెల మొదటి ఆదివారం అవసరమైన వారు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చని పేర్కొన్నారు. అంతర్జాతీయ తెలుగు సమాజానికి మాటా చేస్తున్న సేవలు ఎన్నారైల ప్రశంసలు పొందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# న్యూయార్క్‌లో విజయవంతమైన తానా బ్లడ్ డ్రైవ్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూయార్క్ ఆడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన నిర్వహించిన ఈ బ్లడ్ డ్రైవ్ విజయవంతమైంది.

తానా న్యూయార్క్ కేర్స్ చైర్ ప్రసాద్ కోయి, న్యూయార్క్ కేర్స్ సెమినార్స్ చైర్ రజిత కల్లూరి ఆధ్వర్యంలో అడ్-హాక్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ భర్తవరపు, దిలీప్ ముసునూరు, యమునా మన్నవ, సుచరిత అనంతనేని, హేమలత బొర్రా, జితేంద్ర యార్లగడ్డ, శ్రీనివాస్ నాదెళ్ల సహాయంతో బ్లడ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్లాన్ చేసి విజయవంతంగా నిర్వహించారు.

అడ్-హాక్ కమిటీ మరియు యువ వాలంటీర్లు దాతలకు కావలసిన అన్ని సౌకర్యాలను సమకూర్చి ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. మొత్తంగా 30 పింట్ల బ్లడ్ ను సేకరించారు. సేకరించిన బ్లడ్ ను అవసరమైన వారికి అందించనున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఇచ్చిన మద్దతు వల్లనే విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా హైస్కూల్ పిల్లలు వలంటీర్లుగా చేసిన సేవలు మరువలేనవంటూ వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.





# జపాన్‌లో ఘనంగా కార్తీక వన సమారాధన

తెలుగు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొనే కార్తీక వన సమారాధనను జపాన్‌లోని తెలుగువాళ్ళు కూడా ఘనంగా జరుపుకున్నారు. జపాన్‌లోనూ తెలుగువాళ్ళు తమ సంస్కృతీ, సంప్రదాయాలను చాటుకుంటూ వచ్చే తరానికి కూడా ఈ ఆచార వ్యవహారాలను తెలియజేస్తున్నారు. జపాన్ దేశంలో నివాసం ఉంటున్న తెలుగు ప్రజలు టోక్యోలోని ఓజీమా ప్రాంతంలో కార్తీక వనసమారాధన జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆటపాటలతో తెలుగు వారి ఐక్యతను చాటారు. కార్యక్రమం చివరల్లో పసందైన విందు భోజనంతో వన దేవతకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తెలుగు ప్రజలందరూ పాల్గొన్నట్లు జపాన్ తెలుగు అసోసియేషన్ నాయకులు తెలిపారు. జపాన్‌లో ఎన్నో సంవత్సరాలుగా అన్ని తెలుగు పండుగలనూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన సంస్కృతి, సాంప్రదాయంతో పాటూ ప్రధానంగా పండుగ రోజు కనిపించే వస్త్రధారణ తమ ప్రాంతంలోని ప్రజలను అమితంగా ఆకట్టుకుంటాయని వారు తెలిపారు.

# దుబాయ్‌లో ఘనంగా కార్తీక మహోత్సవం



దుబాయితో పాటు అన్ని ఏమిరేట్లలో సనాతనం, సంఘటితం, సత్సంగం , సహకారం, సత్సంబంధం అనే పంచ సూత్రాల ఆధారంగా తెలుగు బ్రహ్మణులు ఏర్పాటు చేసిన గాయత్రీ కుటుంబం అధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వనసమారాధనకు పలువురు హాజరయ్యారు. మహిళల భక్తి గీతాలు, దీపారాధనలతో ప్రారంభం అయిన కార్యక్రమాలు పిల్లలు పెద్దల ఆత్మీయ పలకరింపులు, పాటలు, కేరింతలతో ఉల్లాసంగా కొనసాగాయి. సంప్రదాయ తెలుగు రుచులతో నిండిన వంటకాలను కార్తిక వనభోజనాల సందర్భంగా అందరికీ వడ్డించారు. ధార్మిక ప్రశ్నావళి, ఆటలు, తంబోల, కామేశ్వర రావు హాస్యభరిత సందేశం, ఆదిభట్ల కామేశ్వర శర్మ ఉపదేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్తలైన ఆదిభట్ల కామేశ్వర శర్మ, కామవరపు లక్ష్మి కామేశ్వర రావు, పారిశ్రామికవేత్త నేమాని వెంకట రమేష్, సామాజికవేత్త పాలగుమ్మి సుబ్బారావులకు గాయత్రి కుటుంబం తరఫున ఆత్మీయ సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించారు.ఈ సందర్భంగా కల్లేపల్లి కుమార్ చంద్రశేఖర్ ఆకస్మిక మృతి పట్ల సభ్యులు ప్రగాఢ సహానుభూతి ప్రకటించి నివాళులు అర్పించారు.

# ఖత్తర్‌లో ఘనంగా కార్తీక వనభోజనాలు



ఖత్తర్‌లో ప్రవాసాంధ్ర సంఘం "మన కుటుంబం" ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు ఉల్లాసంగా పాల్గొన్నారు. రాంబాబు, వీరు, అచ్యుతరావు, అనీల్, రావు, శ్రీధర్, సురేష్‌బాబు, వెంకటసురేష్, రామకృష్ణ, సురేష్ కూనపరెడ్డి, శ్రీనివాస్ కుమార్, రవిప్రకాష్, నిమ్మల రాజు, శంకరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) అధ్యక్షునిగా గడప రమేష్ బాబు




తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి గడపా రమేష్ బాబు ఎంపికయ్యారు. పదకొండో వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఆడిటర్లు గార్లపాటి లక్ష్మా రెడ్డి, బండారు శ్రీధర్‌కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రెండోసారి అధ్యక్షుడిగా నామినేషన్ వేసిన గడప రమేశ్ బాబు, ఆయన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో పాటు నామినేషన్ గడువులోగా ఒకే టీమ్ నుండి నామినేషన్ రావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్టు ఎన్నికల అధికారి దోర్నాల చంద్ర శేఖర్ ప్రకటించారు. తనకు రెండోసారి సేవచేసే అవకాశం ఇచ్చినందుకు గడప రమేష్ అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కార్యవర్గం సహకారంతో సొసైటీని అభివృద్ధి చేయడానికి మరింత కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కార్య, కార్యనిర్వాహక వర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. దీనితో పాటు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఆడిటర్లుగా కిరణ్ కైలాసపు , తెల్లదేవరపల్లి వెంకట కిషన్ రావును కొత్త ఆడిటర్లుగా ఎన్నుకున్నారు. గత 8 సంవత్సరాలుగా ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన బసిక ప్రశాంత్ కుమార్ ఈ సారి ఉపాధ్యక్షులుగా, ప్రాంతీయ కార్యదర్శులుగా సేవలు అందించిన బొందుగుల రాము, నంగునూరు వెంకట రమణ ఈ సారి ప్రధాన కార్యదర్శి మరియు కోశాధికారిగా, కోశాధికారిగా సేవలు అందించిన జూలూరి సంతోష్ కుమార్ ఈ సారి ఉపాధ్యక్షులుగా సేవలు అందించబోతున్నారు. దీంతో నూతన కార్యవర్గం మరియు కార్యనిర్వాహక వర్గంలో అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము, కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు నల్ల భాస్కర్ గుప్త, బసిక ప్రశాంత్ రెడ్డి, జూలూరి సంతోష్ కుమార్, దుర్గ ప్రసాద్ ఎం, మిర్యాల సునీత రెడ్డి, ప్రాంతీయ కార్యదర్శులు, శశిధర్ రెడ్డి, బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, సంతోష్ వర్మ మాదారపు మరియు రవి కృష్ణ విజ్జాపూర్ మరియు కార్యవర్గ సభ్యులు పెరుకు శివ రామ్ ప్రసాద్, శివ ప్రసాద్ ఆవుల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రవి చైతన్య మైసా, చల్లా క్రిష్ణ మరియు సుగుణాకర్ రెడ్డి మొదలగు వారు ఉన్నట్టు తెలిపారు.

# తానా ఫౌండేషన్‌లో నిధుల దుర్వినియోగం...

## ఫౌండేషన్ మాజీ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు చేతివాటం... రాజీనామా

తానా ఫౌండేషన్ మాజీ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు ఎవరిని సంప్రదించకుండా తన సొంత కంపెనీ ఇర్వింగ్ టెక్సాస్ లో వున్న బృహత్ టెక్నాలజీస్ కి సుమారు మూడు మిలియన్ డాలర్ల పైన నిధులను మళ్ళించారు. ఈ విషయాన్ని తానా బోర్డు చాల తీవ్రంగా పరిగణించింది. శ్రీకాంత్ పోలవరపు ఫౌండేషన్ మీటింగ్ లో డిస్కస్ చెయ్యకుండా ఫౌండేషన్ అనుమతి లేకుండా నిధులు మళ్లించడంతో బోర్డ్ సీరియస్ అయింది. తానా బోర్డు చైర్మన్ శ్రీ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి మరియు ఫౌండేషన్ చైర్మన్ శ్రీ శశికాంత్ వల్లేపల్లి శ్రీకాంత్ పోలవరపు ని సంప్రదించగా నిధులు మళ్ళింపు నిజమే అని అది తన సొంత నిర్ణయం అని ఈ సంఘటనకి పూర్తి భాద్యత వహిస్తాను అని ఇమెయిల్ మెసేజ్ ద్వారా తెలిపారు. మరోవైపు మాజీ ట్రెజరర్ శ్రీకాంత్ పోలవరపు నుంచి ప్రతి రూపాయి తిరిగి రాబట్టేందుకు తానా బోర్డ్ పూర్తిగా కట్టుబడి ఉంది. ఈ వ్యవహారాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము.తానాలో ఇంతకుముందు ఎప్పుడూ చోటు చేసుకోని ఈ ఘటనపై నవంబర్ 25న అత్యవసర బోర్డ్ సమావేశాన్ని నిర్వహించాము. ఈ సమావేశానికి శ్రీకాంత్ పోలవరపు హాజరై, తన తప్పిదాన్ని అంగీకరించడమే కాకుండా, పూర్తి బాధ్యత తానే వహిస్తానని స్పష్టంగా తెలిపారని బోర్డ్ చైర్మన్ తెలిపారు. నిధుల మళ్లింపు చర్య తన వ్యక్తిగత నిర్ణయం మాత్రమేనని, దీని గురించి మరెవ్వరికి సంబంధం లేదని శ్రీకాంత్ పోలవరపు స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో శ్రీకాంత్ పోలవరపు తన ఫౌండేషన్ ట్రస్టీ పదవికి రాజీనామా సమర్పించగా, దానిని మేము ఆమోదించాము. ఇప్పటికే లక్ష డాలర్లు తిరిగి చెల్లించిన శ్రీకాంత్ పోలవరపు, మళ్లించిన మొత్తం 3.6 మిలియన్ డాలర్లు తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చారు. దారి మళ్లించిన నిధులను పూర్తిగా తిరిగి రాబట్టేందుకు తానా బోర్డ్ చట్టబద్ధంగా, న్యాయపరంగా, మరియు ఎఫ్‌బిఐ సహాయంతో ముందుకు సాగుతుంది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, కఠిన మార్గదర్శకాలతో సాంకేతిక మరియు పరిపాలనా చర్యలు అమలు చేస్తామని, తానా బోర్డు చైర్మన్ డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి తెలియజేశారు.

కాగా ఈ విషయంకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోశాధికారిగా ఉన్న పోలవరపు శ్రీకాంత్ తానా ఖాతాల్లోని నగదును తన కంపెనీ అకౌంట్‌లోకి మళ్లించుకున్నారు. సెప్టెంబర్ 15 2022 - ఫిబ్రవరి 27 2024 మధ్య కాలంలో 3.04 మిలియన్ డాలర్ల తానా ఫౌండేషన్ నిధులని సొంత కంపెనీ అకౌంట్‌లోకి తరలించుకున్నారు. తానాలో కోశాధికారిగా ఉన్న ఆయన తన అధికారాల్ని ఇతర సభ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని ఇలా స్కాం చేయడానికి అనుకూలంగా మలచుకున్నారు. తానా బోర్డు సమావేశంలో సమన్లు పంపగా నేరాన్ని అంగీకరించారు పోలవరపు శ్రీకాంత్. మొత్తం విషయం బయటపడేసరికి..



అంగీకరించారు. ఈ మొత్తాన్ని తన సొంత కంపెనీ ఖాతాలోకి ఆయన నిస్సంకోచంగా మళ్లించుకున్న వైనం ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చింది. 2024 ఫిబ్రవరిలో తానా ఫౌండేషన్ ఛైర్మన్‌గా శశికాంత్ వల్లేపల్లి, ట్రెజరర్‌గా వినయ్ కుమార్ మద్దినేని ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన వాళ్లు మొదట చేసే పని ఏంటి..? అకౌంట్లలో ఉన్న డబ్బెంత, ఎప్పుడెప్పుడు ఎంతెంత ఖర్చు చేశారు అనే లెక్కలు తీయడమేగా. అదే పనిచేశారు నూతన కార్యవర్గ సభ్యులు. కాని, శ్రీకాంత్ పోలవరపు అనే ఎక్స్-ట్రెజరర్ దాదాపు ఏడు నెలల పాటు అకౌంట్ల వివరాలు ఇవ్వలేదు. పైగా తానా ఫౌండేషన్‌కు రెండు బ్యాంక్ అకౌంట్లు ఉంటాయి. ఒకటి పిఎన్‌సి బ్యాంక్, రెండో అకౌంట్ మెరిల్ లించ్ బ్యాంక్. నిజానికి బ్యాంక్ అకౌంట్ స్టేట్‌మెంట్లన్నీ తానా ఫౌండేషన్ అఫీషియల్ మెయిల్‌కి రావాలి. కాని, శ్రీకాంత్ పోలవరపు మాత్రం.. ఆ అకౌంట్ స్టేట్‌మెంట్లు తన మెయిల్‌కి వచ్చేలా ప్లాన్ చేసుకున్నారు. అందుకే, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ వివరాలు ఇవ్వమని శ్రీకాంత్ పోలవరపును ఎన్నోసార్లు అడిగి, ఫోన్లు చేసి, ఈ-మెయిల్స్ పెట్టారు. అలా అడగ్గా అడగ్గా.. రెండు నెలల తరువాత రియాక్ట్ అయ్యారు. అది కూడా పిఎన్‌సి బ్యాంక్ ఖాతా వివరాలే ఇచ్చారు. మెరిల్ లించ్ బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ ఇవ్వడానికి మాత్రం పలు సందర్భాల్లో, పలు కారణాలు చెబుతూ వచ్చారు. కేవలం కొన్ని జమా ఖర్చుల వివరాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునేవారు. సరే.. ఖర్చుల వివరాలు ఇచ్చారు కదా అని కొంతకాలం సైలెంట్ అయింది కొత్త పాలకవర్గం. బట్.. అకౌంట్స్ ఆడిట్ అయితే జరగాల్సిందేగా. ఆ టైమ్ రానే వచ్చింది. 2023 ఏడాదికి సంబంధించి ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయాల్సిన టైమ్ లో ఇచ్చారు బ్యాంక్ ఆపరేషన్స్ డిటైల్స్. ఆ వివరాలు పట్టుకుని అక్టోబర్-నవంబర్ మధ్య మెరిల్ లించ్ బ్యాంక్ అకౌంట్స్, ఫౌండేషన్ క్విక్ బుక్స్‌లో లెక్కలను ఆడిట్ చేస్తున్నప్పుడు నిధులు మళ్లించారన్న విషయం బయటపడింది.

విషయం బయటపడగానే.. నవంబర్ 25న ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసింది తానా బోర్డ్. ఆ సమావేశానికి వచ్చిన శ్రీకాంత్ పోలవరపుతానే ఈ పని చేశా' అని ఒప్పుకున్నారు. తీసుకున్న డబ్బు తిరిగి ఇస్తానని కూడా చెప్పారు. విషయం మెడకు చుట్టుకుంటోందని అర్థమవగానే.. లక్ష డాలర్లు తానా అకౌంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేశారు కూడా. మిగతా అమౌంట్ డిసెంబర్ చివరి నాటికి ఇచ్చేస్తానని ప్రాధేయపడ్డారు. కాకపోతే.. ఇంత పెద్ద వ్యవహారం అప్పటి ఫౌండేషన్ ఛైర్మన్‌కు తెలియకుండా ఉంటుందా అన్న అనుమానం అయితే ఉండేది. ఆ సమయంలో ఛైర్మన్‌గా ఉన్న వెంకటరమణ యార్లగడ్డను 'ఈ విషయం మీకు తెలియదా' అని ప్రశ్నిస్తే.. జరిగింది వినగానే తానే షాక్ అయ్యానని చెప్పుకోవడం ఆయన వంతు అయింది. శ్రీకాంత్ పోలవరపు కూడా.. ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడ్డానని అంగీకరించారు.

ఏదీ ఏమైనా తానాలో నిధుల గోల్ మాల్ వ్యవహారం ఇప్పుడు తెలుగు సంఘాల్లో సంచలనం సృష్టించింది. దీనిపై వచ్చే కాలంలో తానా బోర్డ్ ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# 2025 సంక్రాంతికి సినిమాల జోరు

టాలీవుడ్‌లో సంక్రాంతి సెంటిమెంట్ చాలామంది హీరోల్లో ఉంది. కాని ఈసారి సంక్రాంతికి కూడా కొందరు హీరోలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భారీ హైప్ ఉన్న సినిమాలే ఈ సంక్రాంతికి రిలీజ్ కానుండటంతో అందరిలోనూ ఆసక్తి ఉంది. ఈసారి ముగ్గురు అగ్ర హీరోలు సంక్రాంతి బరిలో నిలిచారు.

ఒక్కో సినిమా రెండు రోజుల గ్యాప్‌తో థియేటర్లలోకి రావడానికి రెడీ అవుతున్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న గేమ్ ఛేంజర్ జనవరి 10న రిలీజ్ అవుతుంది. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు భారీ హైప్ క్రియేట్ చేసాయి. విడుదలైన మూడు పాటలకు, టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. జనవరి 12న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథా నాయకుడిగా బాబి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న డాకు మహారాజ్ రిలీజ్ అవుతున్నది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అటు రెండు రోజుల గ్యాప్ అనంతరం జనవరి 14న విక్టరీ వెంకటేష్ నటిస్తోన్న సంక్రాంతి వస్తున్నాం రిలీజ్ అవుతుంది. ఇప్పటికే తొలి లిరికల్ సాంగ్ కూడా రిలీజ్ అయింది. ఆ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాపై హైప్ పెంచేలా ప్రచారం నిర్వహించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ మూడు సినిమాలకు భారీ ఎత్తున ఓపెనింగ్స్ వస్తాయని ట్రేడ్ అంచనా వేస్తుంది. ఏ హీరో కూడా ఒకరికొకరు పోటీగా రావడం లేదు. ముగ్గురు హీరోలు రెండు రోజుల గ్యాప్ లో వస్తున్నారు. దీంతో థియేటర్ల సర్దుబాటు సహా ఓపెనింగ్స్ పరంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. మరి అంతిమంగా సంక్రాంతి వార్ లో ఎవరి పై చేయి అవుతుందన్నది? లాంగ్ రన్ లో తేలుతుంది. అయితే ప్రచారం పరంగా మూడు చిత్రాల మధ్య మాత్రం పోటీ తప్పదు. మూడు భారీ సినిమాలు కావడంతో ప్రచారం పరంగా ఎవరి స్ట్రాటజీతో వారు ముందుకెళ్తారు. అది అభిమానుల మధ్య పోటీకి దారి తీస్తుంది.



## డాకు మహారాజ్

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్ . ఈ మూవీని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా విడుదలకు కొన్ని రోజులే మిగిలి ఉండటంతో ఇక బాబీ టీం ఫినిషింగ్ టచ్ ఇచ్చేసింది. బాలకృష్ణను ఈ సారి కంప్లీట్ నయా అవతార్‌లో చూపించబోతున్నాడని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌లో.. ఈ కథ వెలుగును పంచే దేవుళ్లది కాదు.. చీకటిని పంచే రాక్షసులది కాదు.. ఆ రాక్షసులనే ఆడించే రావణుడిది కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసే ఒక రాజుది.. గండ్రగొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది.. నన్ను గుర్తు పట్టావా..? డాకు డాకు మహారాజ్ అంటూ బాలకృష్ణ స్టైల్ ఆఫ్ డైలాగ్స్‌తో గూస్ బంప్స్ తెప్పిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## 'సంక్రాంతికి వస్తున్నాం'

విక్టరీ వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' వంటి విజయవంతమైన సినిమాల తర్వాత రూపొందుతున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. 'శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్' బ్యానర్ పై దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. 2025 జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, 'గోదారి గట్టు' ఫస్ట్ లిరికల్ సాంగ్.. వంటి వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అనిల్ రావిపూడి వరుస సక్సెస్..లతో సూపర్ ఫామ్లో ఉన్నాడు. సంక్రాంతికి రెండు బ్లాక్ బస్టర్స్ కూడా ఇచ్చాడు. అందులో వెంకటేష్ 'ఎఫ్ 2' కూడా ఉంది. ఇక వెంకటేష్ కి సంక్రాంతి సీజన్ మొదటి నుండి బాగా కలిసొస్తుంది. అందుకే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాపై మొదటి నుండి భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'సంక్రాంతికి వస్తున్నాం' మేకర్స్ ప్రమోషన్స్ డోస్ పెంచాలని డిసైడ్ అయ్యారు.



# గేమ్‌ఛేంజర్



గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాను 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా ఒకో పాటను విడుదల చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతోంది రాంచరణ్ టీం. తాజాగా ఈ చిత్రానికి హైలెట్‌గా నిలిచే సన్నివేశం ఒకటి ఉందన్న వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ సీన్‌లో రాంచరణ్ చెప్పే లెంగ్తీ డైలాగ్ ఒకటి సినిమాకే మెయిన్ హైలెట్‌గా ఉండ బోతుందని ఫిలినగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు ఈ సీన్‌లో రాంచరణ్ డైలాగ్ డెలివరీ చూసి ప్రేక్షకులంతా ఆశ్చర్యపోవడం పక్కా అట. శంకర్ సినిమా అంటే పవర్ ఫుల్ డైలాగ్స్ ఉంటాయని తెలిసిందే. మరి రాంచరణ్‌తో ఎలాంటి డైలాగ్స్ చెప్పిస్తాడని అందరిలో ఉత్కంఠ నెలకొంది.

ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తుండగా..ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

ఓ వైపు శరవేగంగా షూటింగ్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా, మరోవైపు ప్రమోషన్స్‌తోనూ సందడి చేస్తోంది. ఇటీవల టీజర్ లాంఛ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరగ్గా, మేకర్స్ తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ అనౌన్స్ చేశారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో 'గేమ్ ఛేంజర్' తొలి ఇండియన్ సినిమాగా రికార్డు సృష్టించనుంది. మరి అదేంటంటే? ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అమెరికాలో గ్రాండ్‌గా నిర్వహించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. టెక్సాస్‌లోని కర్టిస్ కల్వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్ గార్లాండ్ 75040లో ఈవెంట్ జరగున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుకుంటున్న తొలి భారతీయ సినిమాగా 'గేమ్ ఛేంజర్' అరుదైన ఘనత సాధించనుంది. ఈ మేరకు మేకర్స్ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. దానికి 'అమెరికాలో మెగా మాస్ ఈవెంట్' అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు.

---

# వైభవంగా చైతూ, శోభితల వివాహం









టాలీవుడ్ నటుడు అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాల పెళ్లితో ఒక్కటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో వేసిన ప్రత్యేక సెట్‌లో వివాహ వేడుక వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకకు ఇరు కుటుంబాలతో పాటు సినీ ప్రముఖులు, సన్నిహితులు, బంధువులు హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవితో పాటు వ్యాపారవేత్త టీ సుబ్బరామి రెడ్డి, చాముండేశ్వరినాథ్, రాణా దగ్గుబాటి, సుహాసిని, అడవి శేష్, దర్శకుడు కళ్యాణ్ కృష్ణ, అల్లు అరవింద్ దంపతులు, సంగీత దర్శకుడు కీరవాణి, దర్శకుడు శశికిరణ్ తిక్క, అశోక్ గల్లా, దర్శకుడు చందు మొండేటితో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం పెళ్లికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పలువురు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు నాగార్జున. అక్కినేని కుటుంబంలోకి శోభితకు వెల్‌కమ్ చెప్పారు. అక్కినేని కుటుంబానికి ఈరోజు మరిచిపోలేని రోజన్నారు. శోభిత, నాగచైతన్య కలిసి అందమైన జీవితాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషానిస్తోందన్నారు. కుటుంబంతో పాటు స్నేహితుల ప్రేమతో హృదయం ఉప్పొంగుతోందంటూ సోషల్ మీడియా ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు నాగార్జున.



# ఇళ్ల మార్కెట్లో వృద్ధి

రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ ఆరు నెలల్లో (2023 అక్టోబర్ నుంచి 2024 మార్చి వరకు) సానుకూల పనితీరు చూపించనుంది. జూలై–సెప్టెంబర్ త్రైమాసికంపై రియల్ ఎస్టేట్ సెంటిమెంట్ ఇండెక్స్‌ను నైట్‌ఫ్రాంక్, నరెడ్కో సంయుక్తంగా విడుదల చేశాయి. ఏప్రిల్–జూన్ క్వార్టర్‌కు సెంటిమెంట్ స్కోరు 65గా ఉంటే, జూలై–సెప్టెంబర్‌లో 64కు తగ్గింది. అయితే భవిష్యత్ సెంటిమెంట్ స్కోర్ మాత్రం 65 నుంచి 67కు పెరిగింది. వచ్చే ఆరు నెలల్లో రియల్టీ పరిశ్రమ వృద్ధి పట్ల ఉన్న విశ్వాసాన్ని ఇది తెలియజేస్తున్నట్టు నైట్‌ఫ్రాంక్, నరెడ్కో నివేదిక తెలిపింది. రియల్ ఎస్టేట్ పరిశ్రమకు సంబంధించి సరఫరా వైపు భాగస్వాములు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ల అంచనాలు, ఆర్థిక వాతావరణం, నిధుల లభ్యతను ఈ సూచీ తెలియజేస్తుంది. స్కోర్ 50గా ఉంటే తటస్థంగా, 50కి పైన సానుకూలంగా, 50కి దిగువన ప్రతికూల ధోరణిని ప్రతిఫలిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రస్తుత, భవిష్యత్ సెంటిమెంట్ రెండూ సానుకూల శ్రేణిలోనే ఉన్నట్టు తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయని, పరిశ్రమ దీర్ఘకాల సామర్థ్యాలపై స్థిరమైన విశ్వాసానికి నిదర్శనమని నివేదిక పేర్కొంది.

ఇళ్ల మార్కెట్‌లో భవిష్యత్ సెంటిమెంట్ సానుకూలంగా నమోదైంది. ధరలు పెరుగుతాయని 62 శాతం మంది అంచనా వేస్తుంటే, అమ్మకాలు పెరుగుతాయని 40 శాతం మంది భాగస్వాములు అంచనా వేస్తున్నారు. 38 శాతం మంది మార్కెట్ స్థిరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆఫీస్ మార్కెట్‌లో లీజింగ్, సరఫరా, అద్దెల పరంగా బలమైన సానుకూలత కనిపించింది. రానున్న నెలల్లో ఆఫీస్ మార్కెట్ బలమైన పనితీరు చూపిస్తుందన్న అంచనాలున్నట్టు నివేదిక తెలిపింది.

అంతర్జాతీయ అనిశ్చితుల్లోనూ భారత రియల్ ఎస్టేట్ పరిశ్రమ బలంగా ఉండడాన్ని సెంటిమెంట్ సూచీ తెలియజేస్తోందని నరెడ్కో ప్రెసిడెంట్ హరిబాబు పేర్కొన్నారు.






# ఇక్సోరాలో పెట్‌పార్క్

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రణీత్ గ్రూప్ జేఎన్‌టీయూ సమీపంలో ఇక్సోరా పేరుతో ప్రీమియం హైరైజ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. 8.31 ఎకరాల్లోని ఈ ప్రాజెక్ట్‌లో నాలుగు టవర్లుంటాయి. జీ+37 అంతస్తుల్లో మొత్తం 1,504 యూనిట్లు ఉంటాయి. 1,305 చ.అ. నుంచి 3,130 చ.అ. మధ్య ఫ్లాట్ల విస్తీర్ణాలు ఉంటాయి. వెహికిల్ ఫ్రీ పోడియం పార్కింగ్, పెట్ పార్క్, యాంపీ థియేటర్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, స్విమ్మింగ్ పూల్, ఫిట్‌నెస్ స్టేషన్, యోగా డెక్.. ఇలా వందకు పైగా వసతులుంటాయి. 50 వేల చ.అ. క్లబ్‌హౌస్ కోసం కేటాయించారు. ఈ ప్రాజెక్ట్‌లో 80 శాతం ఓపెన్ స్పేస్ ఉంటుంది. గడువులోగా ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి కొనుగోలుదారులకు అందించాలనే లక్ష్యంగా శరవేగంగా నిర్మాణ పనులను చేపడుతున్నామని ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర కుమార్ తెలిపారు. ఇప్పటికే టవర్ 1, 2లలో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయ్యిందని, గ్రౌండ్ ఫ్లోర్ పనులు జరుగుతున్నాయని చెప్పారు.

# ముంబైని మించిపోతున్న ఎన్‌సీఆర్ ప్రాంతం

దేశంలోనే ఖరీదైన రియల్ ఎస్టేట్ మార్కెట్ ఏది అంటే ముంబై అని చెబుతారు. కానీ ఖరీదైన ప్రాపర్టీ డీల్స్‌లో ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం ముంబైని మించిపోతోంది. గుర్గావ్‌లోని డీఎల్ఎఫ్ కామెలియాస్‌లోని ఓ అపార్ట్‌మెంట్ ఇటీవల రూ. 190 కోట్లకు అమ్ముడుపోయింది. ఇది ఎన్‌సీఆర్‌లో అత్యంత ఖరీదైన హై–రైజ్ కండోమినియం అపార్ట్‌మెంట్ డీల్‌గా నిలిచింది. చదరపు అడుగుల ధర (కార్పెట్ ఏరియా) పరంగా దేశంలోనే అతిపెద్దది. ఇండెక్స్‌ట్యాప్‌కు లభించిన పత్రాల ప్రకారం.. ఇన్ఫో ఎక్స్ సాఫ్ట్‌వేర్ టెక్ ప్రయివేట్ లిమిటెడ్ అనే కంపెనీ పేరుతో దాని డైరెక్టర్ రిషి పార్థీ ఈ 16,290 చదరపు అడుగుల పెంట్‌హౌస్‌ని కొనుగోలు చేశారు. ఈ డీల్ డిసెంబర్ 2న నమోదైంది. ఇందుకోసం కంపెనీ రూ.13 కోట్ల స్టాంప్ డ్యూటీ చెల్లించింది. అయితే ఈ డీల్‌పై డీఎల్ఎఫ్ స్పందించలేదు. "చదరపు అడుగుల ప్రకారం చూస్తే ఒక హై రైజ్ అపార్ట్‌మెంట్‌కు రూ. 190 కోట్ల ధర దేశంలోనే అత్యధికం. ఇది ముంబైని మించిపోయింది. సూపర్ ఏరియాను పరిగణనలోకి తీసుకుంటే చదరపు అడుగుకు రూ. 1.18 లక్షలు, కార్పెట్ ఏరియా పరంగా అయితే రూ. 1.82 లక్షలు. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ప్రాపర్టీ ధరలు సూపర్ ఏరియా ప్రాతిపదికన ఉండగా, ముంబైలో కార్పెట్ ఏరియాలో ఉంటాయి. కాబట్టి ఈ గుర్గావ్ ఒప్పందం కార్పెట్ ఏరియా పరంగా ముంబై ధర కంటే చాలా అధికం" అని రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాపెక్విటీ ఫౌండర్–సీఈవో సమీర్ జసుజా పేర్కొన్నారు. ముంబైలోని టానియెస్ట్ ఏరియాల్లో కార్పెట్ ఏరియా ధరలు రూ. 1,62,700 వరకు ఉన్నాయి. ఈ కామెలియాస్ డీల్‌కు ముందు జరిగిన అత్యంత ఖరీదైన అపార్ట్‌మెంట్ డీల్‌లలో ముంబైలోని లోధా మలబార్‌లో జరిగిన డీల్ ఒకటి. ఇక్కడ ఓ కంపెనీ గత ఏడాది చదరపు అడుగుకు (కార్పెట్ ఏరియా) రూ. 1,36,000 చొప్పున రూ. 263 కోట్లకు మూడు అపార్ట్‌మెంట్లను కొనుగోలు చేసింది.



కాగా ఈ డీల్ ను ఇండియాలోనే ఎత్తైన అపార్ట్మెంట్ కు చదరపు అడుగుకు అత్యధికంగా చెల్లించిన ధరగా చెబుతున్నారు రియల్ ఎస్టేట్ విశ్లేషకులు. దీంతో... ఈ విషయం షాకింగ్ గా మారింది. ఢిల్లీ, ముంబై లంటి ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే ఈ ధరలు గుర్గావ్ ప్రాంతంలో కనిపించడం ఆసక్తిగా మారింది. రియల్ ఎస్టేట్ రంగం ఎంత లాభసాటిగా మారిందో ఇలాంటి ఉ

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹ 2.1 Cr ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from — Lakeshore Mall
2 mins from — Balanagar Metro Station
20 mins from — Hitech City
50 mins from — Airport

TG RERA: P02200008770 | Building Permit No: 2527/GHMC/KPL/2024-BP

080 452 48944
asbl.in/landmark

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

52000 sq. ft. of indoor amenities
& even more outdoors

ASBL
LANDMARK
The Great Upgrade



## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.



## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.

Scan this QR to enjoy
the great upgrade!

080 452 48944

asbl.in/landmark

TG RERA: P02200008770 | Building Permit No: 2527/GHMC/KPL/2024-BP

